## క్లుప్తంగా

### గ్రీవెన్స్‌కు అధికారులు హాజరు కావాలి

పుల్లలచెరువు: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌కు మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు ప్రకటనలో ఆదివారం తెలిపారు. ప్రస్తుతం పలు సర్వేలు జరుగుతున్న దృష్ట్యా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రీవెన్స్‌కు తప్పనిసరిగా మండలంలో అధికారులంతా తగిన సమాచారంతో హాజరు కావాలన్నారు.

### జర్నలిస్టు మృతికి ఎమ్మెల్యే సంతాపం

యర్రగొండపాలెం(పుల్లలచెరువు): స్థానికంగా ఓ టీవీ ఛానల్ విలేకరిగా పనిచేస్తున్న షేక్ ఖలీల్ (35) గుండెపోటుతో ఆదివారం మృతి చెందారు. జర్నలిస్టు ఖలీల్ మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

### తహసీల్దార్‌గా కృష్ణమోహన్ బాధ్యతల స్వీకరణ



త్రిపురాంతకం తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వర్తించిన కృష్ణమోహన్

త్రిపురాంతకం: త్రిపురాంతకం తహసీల్దార్‌గా చీరాల కృష్ణమోహన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. కృష్ణమోహన్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఒంగోలులో బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతిపై త్రిపురాంతకం తహసీల్దార్‌గా వచ్చారు. ఆయన్ను రెవెన్యూ సిబ్బంది, పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత



త్రిపురాంతకం శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయానికి తాళం వేస్తున్న అర్చకులు, సిబ్బంది

త్రిపురాంతకం: చంద్ర గ్రహణం సందర్భంగా శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వరస్వామి, శ్రీబాలాత్రిపురసుందరీదేవి ఆలయాలను ఆదివారం మధ్యాహ్నం మూసివేశారు. త్రిపురాంతకం ఆలయాలను చంద్రగ్రహణం అనంతరం సోమవారం ఉదయం సంప్రోక్షణ చేసి దర్శనానికి అనుమతించనున్నట్లు దేవాలయ అధికారులు తెలిపారు.

# రైతన్నకు ఆసరాగా మొక్కజొన్న

- నియోజకవర్గంలో వందల ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులు
- మిర్చి పంటపై రైతుల ఆశలు గల్లంతు



పీవీపల్లిలో సాగు ఉన్న మొక్కజొన్న పంట

పుల్లలచెరువు: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా కొన్ని పంటలను రైతులు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది. మిర్చి వంటి పంటల సాగు ఎంతో ఖర్చు కూడకున్న పని కావడం, ఎంత పెట్టుబడి పెట్టినా తిరిగి చేతికెంత వస్తుందోనన్నది ప్రశ్నార్థకమైంది. ఈ క్రమంలో తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందన్న నమ్మకంతో మొక్కజొన్న సాగుపై రైతులు దృష్టిపెడుతున్నారు. ఇతర పంటలతో పోలిస్తే తక్కువ నీటి అవసరం, తక్కువ పెట్టుబడి కావడంతో నియోజకవర్గంలో పలు మండలాల్లో రైతులు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు.

**120 రోజుల్లో పంట చేతికి..**

ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న రకాలు 120 రోజుల్లో చేతికి వస్తున్నాయి. కేవలం కొన్ని నీటి తడులతో పంట పండడం పూర్తవుతోంది. ఎకరం సాగు చేయాలంటే విత్తనాలు, రసాయన ఎరువులు, మందులు, మూడు నుంచి నాలుగు తడులు, కోత, మార్పిడి, తదితర పెట్టుబడుల రూపంలో రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. దిగుబడి ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల వరకు వస్తోందని, మార్కెట్ ప్రస్తుతం ధర క్వింటా రూ.3500 నుంచి రూ.4 వేల వరకు పలుకుతోందని రైతులు అంటున్నారు. దీంతో తక్కువ సమయంలో చేతికందివచ్చే మొక్కజొన్న పంట సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

**నియోజకవర్గంలో మొక్కజొన్న సాగు వివరాలు..**

| మండలం | సాగు విస్తీర్ణం (హెక్టార్లలో) |
|---|---|
| త్రిపురాంతకం | 634 |
| పుల్లలచెరువు | 313 |
| యర్రగొండపాలెం | 60 |
| పెద్దదోర్నాల | 81 |

**మిరపకు ప్రత్యామ్నాయంగా..**

రెండు సంవత్సరాల నుంచి మిర్చి పంట రైతుల కళ్లలో కారం కొడుతోంది. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతులకు మిర్చి ఎర్రబంగారం కాగా గత ఏడాది నుంచి భారంగా మారింది. 2021–23 వరకు క్వింటా ఎండు మిర్చి రూ.25 నుంచి రూ.30 వేల ధర పలికాయి. గత ఏడాది నుంచి ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. మిరప సాగుకు ఎకరానికి రూ.లక్ష నుంచి రూ.1.25 లక్షల వరకు ఖర్చు వస్తుంది. మిర్చి పంటకు తెగుళ్లు ఆశించడం, దిగుబడులు గణనీయంగా తగ్గడమే కాకుండా, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో రైతులు మిర్చి పంట సాగు చేయాలంటే భయపడిపోతున్నారు. మండలాల్లో మిర్చి సాగు తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గత ఏడాది మిర్చి సాగు చేసి నష్టపోయిన రైతులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్నపై మక్కువ చూపుతున్నారు.

**మిర్చి పంట సాగు చేసి బాగా నష్టపోయాం**

మేము మిర్చి పంట సాగు చేసి ధరలు లేక తీవ్రంగా నష్టపోయాం. దీంతో మా కుటుంబంలో చాలా మందిమి ఈ ఏడు మొక్కజొన్న పంట సాగు చేశాం. నేను రెండు ఎకరాల్లో సాగు చేశాను. పంట కంకి దశ వరకు వచ్చింది. ప్రస్తుతం మార్కెట్‌లో టన్ను రూ.35 వేలకు అడ్వాన్స్ తీసుకున్నాం. మిర్చి పంట సాగు చేసి ఎంతో నష్టపోయాం.

– మస్తాన్‌రెడ్డి, కొత్తూరు

**అవసరం మేరకు మందులు వాడుకోవాలి**

మొక్క జొన్న పంట సాగు చేసే రైతులు అధికారుల సూచనలు, మెళకువలు పాటించాలి. అవసరం మేరకే పురుగుమందులు, ఎరువులు వాడుకోవాలి. పంట సాగు చేసేందుకు ఖర్చు తగ్గడంతో పాటు పెట్టుబడి తక్కువ ఉండడంతో పాటు నాణ్యమైన దిగుబడి వస్తుంది.

– ఈ.వెంకటరవణ, వ్యవసాయ సంచాలకుడు, వైపాలెం

# అన్నదాత పోరును విజయవంతం చేయండి

- రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించాలి
- కూటమి నేతల ఎరువుల దందాను అడ్డుకోవాలి
- అక్రమ ఎరువుల నిగ్గు తేల్చాలని వైఎస్సార్ సీపీ నేతల డిమాండ్



అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: ఈనెల 9వ తేదీన కనిగిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, యన్నాబత్తిన సుబ్బయ్య, చింతా శ్రీనివాసరెడ్డి కోరారు. ఆదివారం స్థానిక వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో అన్నదాత పోరు పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులకు బాసటగా నిలిచేందుకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటానికి ఐదు మండలాల నుంచి రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు తీరని అన్యాయం చేస్తోందని విమర్శించారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులు వెంటనే సరఫరా చేయాలని, ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టు బాటు ధరలు లేవని, ఎరువులు కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే రైతులు వ్యవసాయం చేయాలా లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ఉచిత పంటల బీమాను నిలిపివేశారని, బీమా పథకాన్ని పునరుద్ధరించి అందరికీ వర్తింప జేయాలన్నారు. మున్సిపల్ విభాగం కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి మాట్లాడుతూ.. వరి రైతులకు యూరియా అందించడంలో విఫలమైన సీఎం చంద్రబాబు వరి సాగు చేయవద్దని చెబుతున్నారని, మరి ఏ పంటలు వేసుకోవాలో చెప్పడం లేదని మండిపడ్డారు.

నియోజకవర్గంలో ఇటీవల సీజ్ చేసిన ఎరువులు ఎక్కడ నుంచి వచ్చాయో ఇప్పటికీ నిగ్గు తేల్చలేదన్నారు. సొసైటీలు, ఆర్బీకేలకు చేరిన కాస్తోకూస్తో ఎరువులను పక్క దారి పట్టించారని అనుమానాలున్నాయన్నారు. అవి బయటకు వస్తే ఎక్కడ కూటమి పెద్దల కుట్రలు బయట పడతాయోనని కప్పిపుచ్చుతున్నారన్నారు. కూటమి నేతలు నియోజకవర్గంలో గ్రూపుగా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇదేనా నియోజకవర్గ అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. రాష్ట్రంలో యూరియా కోసం రైతులు క్యూలైన్‌లో చెప్పులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఇది కూటమి సర్కారు ఘోర వైఫల్యానికి నిదర్శనమన్నారు. దోపిడీ ప్రభుత్వానికి రైతులే సరైన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముత్తినీడి సాంబ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, ముస్లిం వింగ్ అధ్యక్షుడు షేక్‌అమీన్ బాషా, మున్సిపాలిటీ వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు తుళ్లూరి బాబురావు, సర్పంచ్ అంకాల శ్రీను, నాయకులు గుంటు పోలయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఇరుగుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల ఏర్పాటు

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ గ్రామ కమిటీలను ఆ పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది.

**త్రిపురాంతకం మండలంలో...**

మండలంలోని డీవీఎన్ కాలనీ గ్రామ ప్రెసిడెంట్‌గా జె.నాగయ్య, జనరల్ సెక్రటరీలుగా పి.వెంకటేశ్వర్లు, ఎం.నాగేశ్వరరావు, ఎ.శ్రీను, ఎస్.వెంకటేశ్వర్లు, ఎ.శ్రీనివాసులు, టి.కోటయ్య, ఎం.రవికుమార్, టి.బాలయ్య, దూపాడు గ్రామ ప్రెసిడెంట్‌గా కె.వెంకటరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎం.పిలట్, కె.దానియోలు, ఎస్.పెద్దనాసర్‌రెడ్డి, వై.నడిపయ్య, సెక్రటరీలుగా కె.చిన్నరామయ్య, ఎస్.వెంకటేశ్వరరెడ్డి, ఎస్.వెంకటచెన్నయ్య, ఎస్.రూతుబాబు, జి.ఉమ్మడివరం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎ.ఆదిరాములు, జనరల్ సెక్రటరీలుగా ఎ.చిన్నశ్రీను, బి.నాసరయ్య, ఇ.సాంబయ్య, పి.పెద్దశ్రీను, సెక్రటరీలుగా ఐ.పోలయ్య, పి.కోటేశ్వరరావు, ఎ.శ్రీను, ఎ.కోటయ్య, గొల్లపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా కె.ప్రసాద్, జనరల్ సెక్రటరీలుగా జి.బాలగురవయ్య, వి.సత్యాలు, ఎం.వెంకటేశ్వర్లు, వై.ఎల్లేష్, వై.ఏసోబు, వై.ఎల్లయ్య, వై.నగేష్,వై.కోటయ్య, కంకణాలపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా ఎన్.చిన్నరాజయ్య, జనరల్ సెక్రటరీలుగా వి.ఆంజనేయులు, జి.ఎల్లయ్య, బి.పాలంకయ్య, జె.శ్రీను, సెక్రటరీలుగా పి.బాల లింగయ్య, బి.యకోబు, బి.ఆదాం, బి.చిన్న ఏసోబు, మేడపి గ్రామ ప్రెసిడెంట్‌గా జి.హనుమయ్య, జనరల్ సెక్రటరీలుగా జి.అశోక్‌బాబు, జి.శ్రీనివాసరావు, ఎస్.నాసర్‌వలి, డి.రమేష్, డి.వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటయ్య, జి.వెంకటసుబ్బయ్య, డి.నరసింహులు, మిట్టపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.శంకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా టి.చెన్నారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.నగేష్, ఎం.యేహోన్, సెక్రటరీలుగా టి.నాగేశ్వరరావు, ఎం.వెంకట నారాయణ, ఎం.వెంకటయ్య, ఎం.పెద్దబాబు, నడిగడ్డ గ్రామ ప్రెసిడెంట్‌గా జి.రమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.కోటిరెడ్డి, జి.వెంకటనారాయణరెడ్డి, వై.సుబ్బారెడ్డి, వి.వెంకటరెడ్డి, సెక్రటరీలుగా ఎస్.ఏలియా, యు.సుబ్బారావు, ఎం.రవి, పి.వెంకటేశ్వర్లు, ఒడ్డుపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఒ.చిన్న వీరయ్య, జనరల్ సెక్రటరీలుగా ఒ.రమేష్, పి.పుల్లారావు, జి.తిరుపతిరెడ్డి, కె.సురేష్, సెక్రటరీలుగా కె.మరియబాబు, బి.వెంకటస్వామి, ఇ.కృష్ణ, డి.నాగూర్, పాతఅన్నసముద్రం గ్రామ ప్రెసిడెంట్‌గా పి.చిన్న వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా వి.వెంకటేశ్వర్లు, జె.పోలురాజు, టి.శ్రీను, బి.వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా ఎం.రామయ్య, డి.ఆంజనేయులు, పి.సామియేల్, ఎ.రమణారెడ్డి, పాత అన్న సముద్రం ప్రెసిడెంట్‌గా డి.సుబ్బయ్య, జనరల్ సెక్రటరీలుగా పి.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, పి.అచ్చయ్య, సెక్రటరీలుగా ఆర్.పెద్దగంగరాజు, ఎం.అవుల రాజయ్య, డి.సుబ్బారావు, ఎం.వెంకటేశ్వర్లు, రాజుపాలెం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎ.చెన్నకేశవరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎ.అంజిరెడ్డి, జి.నరసింహులు, సి.సుందరయ్య, కె.చిన్నఅంకిరెడ్డి, సెక్రటరీలుగా బి.గాలయ్య, టి.శ్రీను, టి.బాలు, ఎ.వీరారెడ్డి, సంగం తండా గ్రామ ప్రెసిడెంట్‌గా ఆర్.సక్రూనాయక్, జనరల్ సెక్రటరీలుగా పి.చిన్న మౌలాలి, జి.గంగరాములు, ఆర్.రాంబాబునాయక్, బి.వెంకటేశ్వర్లు నాయక్, జి.ఆదెయ్య, బి.గోవింద్ నాయక్, కె.సుబ్బారావు, ఆర్.రాజానాయక్, సోమేపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా ఆర్.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా జి.సాంబయ్య, ఆర్.ఏడుకొండలు, వి.కోటేశ్వరరావు, పి.రామయ్య, ఎం.గురవయ్య, డి.వెంకటరవణయ్య, ఎన్.ప్రశాంత్, విశ్వనాథపురం గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.రంగబాబు, జనరల్ సెక్రటరీలుగా జి.చిన్నరంగయ్య, జి.కుమార్, డి.నాసర్‌వలి, వై.బాబురావు, సెక్రటరీలుగా సి.వెంకటనారాయణ, ఎం.పెద్దపాపయ్య, పి.వెంకటేశ్, కె.చిన్న సుబ్బయ్యలను నియమించారు.

**పెద్దదోర్నాల మండలంలో...**

బోడేనాయక్ తండా గ్రామ ప్రెసిడెంట్‌గా కె.కృష్ణానాయక్, జనరల్ సెక్రటరీలుగా పి.హనుమాన్‌నాయక్, డి.బాలు నాయక్, డి.రాంజీ, కె.పోలయ్య, సెక్రటరీలుగా డి.రామనాయక్, సి.ఎర్రబయ్యన్న, జె.కోటా నాయక్, పి.ఆంజనేయ నాయక్, చిన్నగుడిపాడు గ్రామ ప్రెసిడెంట్‌గా ఎస్.వెంకటరమణబాబు, జనరల్ సెక్రటరీలుగా ఐ.చిన్నరాములు, ఎం.రమేష్, జె.సాయి, జె.శ్రీనివాసులు, సెక్రటరీలుగా డి.పెద్దిరాజు, జి.కాశిరెడ్డి, జె.దానియోలు, పి.దానం, చింతల గ్రామ ప్రెసిడెంట్‌గా కె.పోతయ్య, జనరల్ సెక్రటరీలుగా కె.వెంకటయ్య, జె.పోతురాజు, బి.ఆవులయ్య, బి.వెంకటరత్నం, సెక్రటరీలుగా కె.అయ్యన్న, కె.వెంకటేశం, కుడుముల వెంకటేశ్వం, కె.బయ్యన్న, గంటవానిపల్లె గ్రామ ప్రెసిడెంట్‌గా వై.కోటిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.మంత్రూనాయక్, ఎ.కొండయ్య, బి.వెంకటస్వామి, పి.బాల మంత్రూనాయక్, సెక్రటరీలుగా కె.చిన్న వెంకటేశ్వరరెడ్డి, జి.శివానాయక్, వై.పెద్దజాన్, ఎస్.ఆనందరావు, జమ్మిదోర్నాల ప్రెసిడెంట్‌గా బి.ఆవులయ్య, జనరల్ సెక్రటరీలుగా బి.రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు, బి.రాజులు, ఎం.నాగేశ్వరరావు, సి.రాజులు, సి.గంగయ్య, పి.రాజేష్, పి.జక్కయ్య, కటకానిపల్లె గ్రామ ప్రెసిడెంట్‌గా డి.రమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి.రాజయ్య, ఆర్.బాలకాశి, కె.తిరుపతిరెడ్డి, వై.వందనం, సెక్రటరీలుగా ఎస్.రమణయ్య, పి.వీరయ్య, డి.చిన్న నాసర్, ఆర్.పోలయ్య, కొర్రపోలు గ్రామ ప్రెసిడెంట్‌గా బి.వీరన్న, జనరల్ సెక్రటరీలుగా కె.వెంకటేశం, డి.మల్లయ్య, కుడుముల వెంకటేశం, ఎ.రామారావు, సెక్రటరీలుగా యు.హనుమయ్య, యు.పెద్దమల్లయ్య, సి.పోలయ్య, ఎ.కటికలు, పెద్ద బొమ్మలాపురం గ్రామ ప్రెసిడెంట్‌గా సి.మల్లికార్జునరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా జి.శ్రీనివాసరెడ్డి, ఎస్.సంగిరెడ్డి, ఆర్.నాగేశ్వరరావు, జి.వెంకటయ్య, ఎ.వీరారెడ్డి, కె.లక్ష్మినారాయణ, ఎస్.బాల కోటయ్య, బి.శ్యాంబాబు, వై.చెర్లోపల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా వి.శివనారాయణరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎ.నాగిరెడ్డి, ఎస్.యర్రయ్య, జె.పెద్ద కాశయ్య, పి.కాశయ్య, సెక్రటరీలుగా బి.బాలవర్ధిరెడ్డి, ఆర్.చిన్నబాబి, జి.రవి, కె.ప్రసాద్, యడవల్లి గ్రామ ప్రెసిడెంట్‌గా సి.వెంకటేశ్వరరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వి.హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్.ఆంజనేయులు, సి.బాలవెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా టి.శ్రీను, సి.బాలక్రిష్ణ, ఎస్.వెంకటయ్య, కె.రమేష్‌లను నియమించారు.

# వైభవంగా గిరి ప్రదక్షిణ ప్రత్యేక పూజలు



త్రిపురాంతకం గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

త్రిపురాంతకం: శ్రీపార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయ గిరి ప్రదక్షిణ ఆదివారం వైభవంగా జరిగింది. త్రిపురాంతకం కుమారగిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రతి పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తజనులు ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఆశీర్వచనం అందించి ప్రసాదాలు పంపిణీ చేశారు.

# కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్యాయం



చందలూరులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో నాయకులు

దర్శి: కూటమి ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి మండిపడ్డారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చందలూరు, తుమ్మిదలపాడు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం నిర్వాకాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ రైతులను మోసం చేయడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. 143 హామీలు ఇచ్చి ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను దారుణంగా మోసగించారని ధ్వజమెత్తారు. రైతులు గ్రామాల్లో యూరియా కొరతతో అల్లాడుతుంటే, బ్లాక్ మార్కెట్‌లో యూరియా లభిస్తుండటం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. సొసైటీలు, ఆర్‌బీకేలకు వచ్చిన యూరియాను కూటమి నేతల కనుసన్నల్లోనే బ్లాక్ మార్కెట్‌కు తరలించారని ఆరోపించారు. యూరియా కొరతను అధిగమించలేక అసలు వరి పంటనే సాగుచేయవద్దని సీఎం చంద్రబాబు చెప్పడం దారుణమన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా ప్రభుత్వ ధరకు బస్తా యూరియా అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ఎరువులు, పురుగుమందులు అందజేస్తే, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతు సేవా కేంద్రాలుగా పేర్లు మార్చి కనీస సేవలు కూడా నిలిపేశారని దుయ్యబట్టారు. అరకొరగా పథకాలు ఇవ్వడం, అన్నీ ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం తప్ప కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కేవీ రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు మిల్లర్ బుజ్జి, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మీ రెడ్డి, నియోజకవర్గ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు 5వ వార్డు కౌన్సిలర్ తుళ్లూరి బాబూరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అంకాల శ్రీను, జిల్లా యూత్ కమిటీ సభ్యుడు నలదిమ్ము యోగిరెడ్డి, మాజీ ఎంపీపీ అద్దగిరి నాగేశ్వరరావు, 12వ వార్డు నాయకుడు అన్నవరపు రవి తదితరులు పాల్గొన్నారు.



తుమ్మెదలపాడులో క్యూఆర్ కోడ్‌ను ప్రదర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దదోర్నాల: ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వారిని ఆదివారం సన్మానించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఫాదర్ ఫెర్రర్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు నాయకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఈఓ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన జి.వెంకట గోపాలయ్యతో పాటు, మండల స్థాయిలో అవార్డులు పొందిన కె.వెంకయ్య, డి.సుధాకర్, సువర్ణ, నారాయణమ్మ, బి.శ్రీనువాసులు, మహమ్మద్ హనీఫ్‌లకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

# డీవైఎఫ్ఐ దర్శి మండల కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న కేవీ పిచ్చయ్య

దర్శి: డీవైఎఫ్ఐ మండల కమిటీ ఎన్నికను స్థానిక సుందరయ్య భవన్‌లో ఆర్ జెస్సీ పాల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా షేక్ పీరా సాహెబ్, కార్యదర్శిగా ఆర్ జెస్సీ పాల్, ఉపాధ్యక్షుడిగా బిజ్జం శ్రీనివాసులు రెడ్డి, కె.కళ్యాణ్. పి.లోకేష్, సహాయ కార్యదర్శులుగా కంట వెంకట్రావు, బి.రామాంజి నాయక్, టి.రాకేష్ రోషన్, డి.గోపి, కమిటీ సభ్యులుగా ఎల్.శ్రీనివాసులు రెడ్డి, షేక్ సుబానీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, పిచ్చయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగం విచ్చలవిడిగా పెరిగి పోతోందన్నారు. ప్రభుత్వాలు నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి రాష్ట్ర కేంద్ర శాఖల్లో ఖాళీగా ఉన్న 8 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్లు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, నల్లధనాన్ని వెలికి తీయాలన్నారు. దొనకొండను పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ఖాళీ పోస్టుల భర్తీ కోసం పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లికి పొంగళ్లు



ప్రత్యేక అలంకరణలో గంగమ్మ తల్లి

తాళ్లూరు: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో కొలువై ఉన్న గుంటి గంగా భవానీ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిగ్రహమూర్తిని పూజారులు మెట్టెల బాలరాజు, పి.విజయలక్ష్మి ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ బ్రాహ్మణ అర్చకుడు కామేశ్వర శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు చేశారు. భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పుట్ట,నాగ శిలలు, మల్లికార్జున స్వామి వారికి పూజలు చేశారు. భక్తులకు అవసరమైన వసతులు ఏర్పాట్లను ఆలయ ఈఓ జి.వాసుబాబు, చైర్మన్ కె.గురుబ్రహ్మం, ఏఆర్ కె.ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.



ఆలయం మూసివేసిన దృశ్యం

**చంద్ర గ్రహణంతో ఆలయం మూసివేత**

ఆదివారం కావడంతో వేకువ జాము నుంచే పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. చంద్ర గ్రహణం వల్ల మధ్యాహ్నం 3 గంటలకే ఆలయం మూసివేసినట్లు ఈఓ జి.వాసుబాబు తెలిపారు.

### ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో వేనూతల కాటమరాజుస్వామి

పెద్దారవీడు: మండలంలోని గుండంచర్ల గ్రామం సమీపంలో నల్లమల అడవిలో వెలసిన గంగాభవానీ వేనూతల కాటమరాజుస్వామి, మండల కేంద్రం పెద్దారవీడు గ్రామం సమీపంలో వెలసిన అంకాళమ్మ దేవత, ఎస్ కొత్తపల్లి గ్రామం సమీపంలో వెలసిన నాగాంజనేయస్వామి పుట్టకు ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కాటమరాజు స్వామి, గంగభవానీ దేవతకు అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అంకాళమ్మ దేవతకు పసుపు, కుంకుమ, చీరలు, గాజులు, నాగమయ్యపుట్టకు పాలు, పండ్లు సమర్పించారు. ఆలయాల ప్రాంగణంలో పొంగళ్లు తయారు చేసి స్వామి, అమ్మవార్లకు చెల్లించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, కాయకర్పూరం సమర్పించి, మొక్కులు చెల్లించారు.